మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

● రుణాలు సకాలంలో చెల్లించినవారికి ప్రోత్సాహకాలు ● కలెక్టర్ విజయేందిర బోయి

నవాబ్‌పేట, అక్టోబర్ 15 : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కలెక్టర్ పర్యటించి పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల పనులను పరిశీలించారు. మండలంలోని యన్మన్‌గండ్ల, లింగంపల్లి గ్రామాల్లో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటుకోళ్ల పెంపకం ఫారాన్ని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో కొనసాగుతున్న సీతాఫలాల ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలించారు. అలాగే లింగంపల్లికి వెళ్లి ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణం, విద్యార్థుల విద్యాబోధనపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు మహిళా సమాఖ్య ద్వారా తీసుకున్న రుణాల సక్రమంగా సద్వినియోగం చేసుకొని స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. సకాలంలో రుణాలు చెల్లించే సంఘాలకు ప్రోత్సాహకాలు అందజేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నర్సిములు, ఏపీడీ జోజప్ప, డీపీఎం నాగమల్లిక, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో జయరామ్‌నాయక్, ఎంపీవో భద్రునాయక్, మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు బాలమణి, కోశాధికారి యశోద, ఏపీఎం జీవరత్నం, ఏపీవో జ్యోతి పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో సీతాఫల్ ప్రాసెసింగ్ యూనిట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

● మెడికల్ కళాశాలలో వసతులు సమకూర్చాలి
● నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, అక్టోబర్ 15 : మండలంలోని అప్పక్‌పల్లి శివారులో నిర్మించిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అధికారులను ఆదేశించారు. మెడికల్ కళాశాల మీటింగ్ హాల్‌లో మంగళవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెడికల్ కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మించాలని, రోడ్లు వేయాలని టీజీఎంఐడీసీ అధికారులకు ఆదేశించారు. స్టేట్ హెల్త్ డైరెక్టర్ ఆదేశాల మేరకు కళాశాలలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ (ఎంసీహెచ్) విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు అవసర వైద్య పరికరాలు సమకూర్చాలన్నారు. ముఖ్యంగా ఐసీయూ, క్యాజువాలిటీ, ఆక్సిజన్, నీటి వసతి, ఆపరేషన్ థియేటర్‌కు ఒక జనరేటర్, సీటీ స్కాన్, గైనకాల జిమ్టు, పిల్లల వైద్య నిపుణులు అవసరమని, నర్సింగ్ కాలేజీ, ఎంసీహెచ్ విభాగానికి నీటి వసతి కోసం ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించాల్సి ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ రాంకిషన్ కలెక్టర్‌కు తెలిపారు. దీంతో మిషన్ భగీరథ పైపులైన్‌లు, ఓవర్ హెచ్ ట్యాంకు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మిషన్ భగీరథ ఈఈని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా దవాఖాన మందుల సరఫరాకు సంబంధించి కేవలం వంద పడకల సామర్థ్యానికే అనుమతి ఉందని.., ప్రస్తుతం 390 పడకలతో ఏర్పాటు చేస్తే సరిపడా మందుల సరఫరా ఇండెంట్ పంపాల్సి ఉంటుందని సూపరింటెండెంట్ మల్లికార్జున్ కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు అవసర వైద్య ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాలని కలెక్టర్ సూచించారు. కళాశాలకు ప్రత్యేక బస్సు రావడానికి సమయం పడుతుందని, ఓపీ వేళలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి కళాశాల వరకు బస్సులు నడిపించేలా చూడాలని ఆర్టీసీ డీఎం లావణ్యను ప్రిన్సిపాల్ కోరగా.. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రయత్నిస్తానని సమాధానమిచ్చారు. సమావేశంలో డీఎస్పీ లింగయ్య, ట్రాన్స్‌కో ఎస్ఈ ప్రభాకర్, ఆర్‌ఆండ్‌బీ డీఈ రాములు, సీఐ శివశంకర్, వైద్య బృందం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిరబోయి

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, అక్టోబర్ 15 : ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని కలెక్టర్ విజయేందిరబోయి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డీఎస్సీ-2024 ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు తాము కోరుకున్న స్థానం వచ్చినా రాకపోయినా క్రమశిక్షణ, నిస్వార్థపూరితమైన విధులు, బాధ్యతలు నిర్వర్తించాలని సూచించారు. పోస్టింగ్ కేటాయించిన చోట మంచి పేరు, ఖ్యాతిని ఆర్జించాలని విద్యార్థులకు మెరుగైన గుణాత్మక విద్యను అందించాలని సూచించారు.

ఆర్డర్‌కాపీని అందజేస్తున్న కలెక్టర్ సిక్తాపట్నాయక్

196 మందికి పోస్టింగ్‌లు

డీఎస్సీ-2024 ద్వారా ఎంపికైన వారిలో 196 మంది ఉపాధ్యాయులకు కలెక్టర్ చైర్మన్‌గా, అదనపు కలెక్టర్ రెవెన్యూ, జెడ్పీ సీఈవో, డీఈవో సభ్యులుగా గల కమిటీ మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఆప్షన్‌కు అనుగుణంగా పోస్టింగ్‌లు కేటాయించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ తెలిపారు. ఉదయం 8:30గంటలకే ఉపాధ్యాయుల కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని అధికారులు తెలిపినా.. మధ్యాహ్నం 2గంటల తర్వాత ఈ ప్రక్రియ కొనసాగించారు. రాష్ట్రస్థాయిలో పోస్టింగ్‌లు కేటాయింపు, కౌన్సెలింగ్ నిర్వహణపై ఆదేశాలు సకాలంలో అందక పోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మెహన్‌రావు, జెడ్పీ సీఈవో వెంకట్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ సీఎంవో డాక్టర్ బైకని బాలుయాదవ్, ఏఎంవో శ్రీనివాస్, ఏడీ అనసూయ, సంపత్, డీఈవో కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల కేటాయింపు

నారాయణపేట రూరల్, అక్టోబర్ 15 : డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులకు మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. పాఠశాలలను కేటాయించారు. ఈ ప్రక్రియను కలెక్టర్ సిక్తాపట్నాయక్ పర్యవేక్షించి ఉపాధ్యాయులకు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 234 పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్, భాషా పండితులకు అలాట్‌మెంట్ చేశారు. ఎస్జీటీలకు బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సర్వేసెస్ మదన్ మోహన్, డీఈవో అబ్దుల్‌ఘని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, ఆర్డీవో మదన్ మోహన్, అధికారులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాదాలను నివారించాలి

● ఎస్పీ జానకి

భూత్పూర్/బాలానగర్, అక్టోబర్ 15 : మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఎస్పీ జానకి మంగళవారం దాదాపు 60కిలో మీటర్ల జాతీయ రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ రోడ్డు నాణ్యతను, వాహన వేగ పరిమితి, రోడ్డు ఉన్న సూచిక బోర్డులను, వాహనాల రాకపోకలను పరిశీలించారు. మొదటగా బాలానగర్ మండలం నుంచి అడ్డాకుల చివరి వరకు జాతీయ రహదారిని పరిశీలించారు. అనంతరం నేషనల్ హైవే అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రోడ్డు నాణ్యతను పెంచాలని, వేగం తగించే దశు సూచిక బోర్డులను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. అదేవిధంగా మధ్యం తాగి వాహనాలను నడిపే వారి స్థితిగతులను తెలియజేయడానికి సీసీ కెమెరాలలో కనిపించేటట్లు ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్‌ను ధరించేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా స్పీడ్ కంట్రోల్ చేయాలని పేర్కొన్నారు. అలాగే బాలానగర్ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగకుండా ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని అధికారులు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ జానకి సూచించారు. ఎన్ హెచ్ఏఐ అధికారులతో కలిసి మంగళవారం 44 వ జాతీయ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఆమె పరిశీలించారు. షాద్‌నగర్-బాలానగర్ సరిహద్దులోని నోమోపాన్ పరిశ్రమ వద్ద, బాలానగర్, పెద్దాయపల్లి, కేతిరెడ్డిపల్లి ప్రాంతాల్లోని బ్లాక్ స్పాట్లను ఆమె పరిశీలించారు. బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై పైవంతెన నిర్మాణం పనులు ప్రారంభిస్తే వాహనాలు ఆగకుండా వెళ్లేందుకు సర్వీసు రోడ్డు గుంతలు లేకుండా ఉండాలని, రాత్రివేళల్లో లైట్లు విధిగా ఉండాలని సూచించారు. సర్వీసు రోడ్లపై ఇతర వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఎస్సైలు చంద్రశేఖర్, శ్రీనివాసులు, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్ బాలానగర్ ఎస్సై తిరుపాజీ సిబ్బంది ఉన్నారు.

బాలానగర్ : జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ జానకి

ప్రమాదాల నివారణకు చర్యలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 15 : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎస్పీ జానకి తెలిపారు. మంగళవారం జిల్లాలోని జాతీయ రహదారి-44పై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. బాలానగర్ నుంచి అడ్డాకుల వరకు ముఖ్య వైద్య బ్లాక్ స్పాట్స్‌ను నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా యాథరిటీ (ఎన్ హెచ్ఏఐ) అధికారులు, పోలీసులు అధికారులతో కలిసి సందర్శించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన అంశాలపై వివరించారు. కార్యక్రమాల్లో మహబూబ్‌నగర్ డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, జడ్చర్ల టౌన్, రూరల్ సీఐలు ఆదిరెడ్డి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలి

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మిడ్జిల్, అక్టోబర్ 15 : సైబర్ నేరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో గ్రామీణ వికాస్ బ్యాంక్ వద్ద పోలీసులు ఖాతాదారులకు, ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది శ్రీనివాసులు, సురేశ్, హోంగార్డు శ్రీను, ప్రజలు ఉన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

నారాయణపేట, అక్టోబర్ 15 : వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ కానిస్టేబుల్ నరేశ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని వీర సావర్కర్ చౌరస్తా వద్ద ప్రజలు, వాహనచోదకులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలో పట్టుబడితే జరిమానా తోపాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించాలని, ప్రధాన రహదారులపై పార్కింగ్ చేయరాదన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ గోవింద్‌రెడ్డి, వాహనదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సంస్కృతిని వివరించాలి

మాట్లాడుతున్న జకియా సుల్తానా

నారాయణపేట, అక్టోబర్ 15 : విద్యార్థులకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంస్కృతీ సంప్రదాయాలను తెలియజేయాలని అదనపు జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో న్యాయసేవా సంస్థ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలిక దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాల బాలికలకు 'గుడ్ టచ్-బ్యాడ్ టచ్'పై అవగాహన కల్పించాలన్నారు. స్త్రీ, పురుష సమాన త్వాన్ని ప్రతిబింబించేలా మహిళలు ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నారు. లింగ అసమానతలు, విద్య, పోషణ, బాల్య వివాహాలు, వివక్ష తదితర అంశాలపై వివరించాలన్నారు. కార్యక్రమంలో ఏపీపీ సురేశ్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

స్వీపర్లకు వేతనాలివ్వాలి

ధన్వాడ, అక్టోబర్ 15 : మండలంలో పనిచేస్తున్న స్వీపర్లకు మూడు నెలల నుంచి జీతాలు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని స్వీపర్ల సంఘం మండల లాక్ష్మి క్షమ వెంకటేశ్ములు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలల్లో పనిచేసే స్వీపర్లు తక్కువ జీతంతో కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారని, నాలుగు నెలలకోసారి ఇస్తుండడంతో పోషణ భారంగా మారిందన్నారు. స్వీపర్లకు నెలకు రూ.18 వేల జీతం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బైక్ చోరీ

ధన్వాడ, అక్టోబర్ 15 : మండల కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీకి చెందిన సూరి గౌడ్‌బైక్‌ను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు.

నార్లోనికుంటలో మద్యనిషేధంపై తీర్మానం

దేవరకద్ర, అక్టోబర్ 15 : మండలంలోని నార్లోనికుంటలో మంగళవారం నుంచి మద్యపానం నిషేధిస్తున్నట్లు గ్రామస్తులు తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఉదయం గ్రామంలో గ్రామస్తులు అంతా కలిసి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో ప్రతిఒక్కరూ మద్యం తాగరదని, గ్రామంలో మద్యం విక్రయించిన అట్టువంటి వారికి లక్ష రూపాయలు జరిమానా విధించాలని తీర్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామాంజనేయులు, కేశవులు, శేఖర్ గౌడ్, కృష్ణయ్య, రాజు ఉన్నారు.

సహాయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నియామకం

కృష్ణ, అక్టోబర్ 15 : సహాయ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుడెబల్లూర్ గ్రామానికి చెందిన వాకిటి బస్వరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ముడుమాల గ్రామానికి చెందిన తిమ్మప్పను నియమిస్తూ ఆ సంస్థ అధ్యక్షుడు శివప్రసాద్ యాదవ్ వారికి నియామక పత్రం అందజేసినట్లు వారు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ

అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 15 : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సమన్వయకర్త డాక్టర్ శశికాంత్, రిజియన్ సెక్రటరీ గోవర్ధన్ జన్మదినం వేడుక సందర్భంగా జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ కార్యాలయం, ప్రభుత్వ దవాఖానలో పేదలకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన వితరణ నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో రిజియన్ చైర్మన్ ఆశోక్‌కుమార్ యాదవ్, ముత్తుంజయ, లక్ష్మణ్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, సుదర్శన్, యాదవ్, సభ్యులు బుచ్చిబాబు, రుద్రోజీ, సంజీవ్, నాగరాజు, సుభాష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మిడ్జిల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి

మిడ్జిల్, అక్టోబర్ 15 : మండలంలోని తీలేరు సింగిల్‌విండో కార్యాలయంలో పీఏసీసీఎస్ చైర్మన్ రాజేందర్ గౌడ్ మంగళవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బీ గ్రేడ్‌కు రూ.2,300, సన్న వడ్లకు ప్రభుత్వం అదనంగా రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ రఫీయొద్దీన్, సీఈవో కృష్ణ, వైస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, డైరెక్టర్లు జయసింహారెడ్డి, రాములు, వరదరాజులురెడ్డి, నాయకులు సూర్య మోహన్, కృష్ణయ్య, హరీశ్, నరహరి, తిమ్మారెడ్డి, ఆంజనేయులు, రవి, రఘు తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, అక్టోబర్ 15 : మండల కేంద్రంలో పీఏసీసీఎస్ కార్యాలయం వద్ద జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ వైస్‌చైర్మన్ అల్వాల్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గౌస్, రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సత్యం గౌడ్, బంగారు, భీమయ్య, సాయిలు, వెంకటయ్య, సంపత్‌కుమార్, బాలయ్య, జహంగీర్, బుచ్చిరెడ్డి, రాములు, రవీందర్‌రెడ్డి, అశోక్, పర్వతాలు, మల్లయ్య, లక్ష్మణ్, సురేశ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాజేందర్ గౌడ్

రుద్రారంలో..

నవాబ్‌పేట, అక్టోబర్ 15 : మండలంలోని రుద్రారంలో మంగళవారం సింగిల్‌విండో ఆధ్వర్యంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో చైర్మన్ మాడెమోని నర్సిములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్లు శశిధర్‌రెడ్డి, ప్రతాప్, నాగ అంజయ్య, నాయకులు గోపాల్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, బంగ్లారవి, రవీందర్, సింగిల్‌విండో కార్యదర్శి హన్మంతు పాల్గొన్నారు.

సంప్రదాయ వైద్యంతో సర్వరోగాలు దూరం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 15: సంప్రదాయ వైద్యంతో సర్వ రోగాలు దూరమవుతాయని డాక్టర్ సురేందర్‌సింగ్ తెలిపారు. మంగళవారం మహబూబ్‌నగర్ పట్టణం వెంకటేశ్వర కాలనీలోని శ్రీలక్ష్మీ హయగ్రీవ స్వామి దేవాలయంలో ఆక్యుప్రెషర్ మాగ్నెటిక్ వైబ్రేషన్స్ నేచురల్ థెరఫి ట్రీట్‌మెంట్ మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిజియో థెరపిస్టు వైద్యులు సురేందర్‌సింగ్, కైలాష్, మనీశ్‌రాజ్ పురోహిత్ మాట్లాడుతూ ఏ వయసు వారైనా ఈ శిబిరానికి హాజరు కావచ్చని తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. ఉదయం 8:30గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు.. సాయంత్రం 4 నుంచి రాత్రి 8:30గంటల వరకు ఉంటుందని తెలిపారు.

పాడి రైతులు వినియోగించుకోవాలి

● మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, అక్టోబర్ 15 : గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వీరన్నపేట మండల పశువైద్యశాలలో జరిగిన గాలికుంటు వ్యాధి నివారణ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కలెక్టర్ విజయేందిరబోయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి గేదెలకు, గొర్రెలకు సంక్రమించే ప్రధాన వ్యాధి అని, ఈ వ్యాధితో పాడిరైతు భారీగా నష్టపోతారని అందుకే ప్రతి ఒక్క పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రైతులు తమ గొర్రెలకు, గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి మధుసూదన్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పెద్ద విజయ్‌కుమార్, గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, కౌన్సిలర్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మధు, రైతులు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి పశువుకూ టీకా వేయించాలి

నారాయణపేట టౌన్/ హన్వాడ/ మాగనూర్/ కృష్ణ, అక్టోబర్ 15 : ప్రతి పశువుకూ గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి ఈశ్వర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో మంగళవారం టీకాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు నెలలకోసారి టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు. టీకాలను వేసేందుకు 26 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పశువుకూ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలని హన్వాడ మండల పశువైద్యాధికారి విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని బుద్ధారం గ్రామంలోని పశువులకు గాలికుంటు రోగ నివారణ టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 9వ తేదీ వరకు పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు. మూగజీవాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండలన్నారు. అదేవిధంగా మాగనూర్ మండలం మందిపల్లి, కృష్ణ మండలం ముడుమాల గ్రామాల్లో పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి అనిరుధ్‌చార్య, మాధవరెడ్డి, సిబ్బంది హన్మంతు, రాములు, మల్లికార్జున్, హరిప్రసాద్, మహేందర్, రాజేశ్, వెటర్నరీ అసిస్టెంట్ శశికుమార్, పశు వైద్య సిబ్బంది లక్ష్మి, లింగప్ప, నాగప్ప, శంకరప్ప, రామారావు, హనుమంతరావు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Chouhan Srinivas Rao S/o Ambaji Rao, age 47 years, Occ: Business, R/o H.No.8-53/1, Vinayaka Nagar, Makthal Vil & Mndl., Narayanpet Dist. **Applicant/ Borrower / Prop. Holder** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్థిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.
SCHEDULE OF THE PROPERTY
The Residential open plot bearing No.51, admeasuring 150 Sq. Yrds., out of Sy.No.943, situated at LN Colony, Makthal Village Sivar, Makthal Mandal, Narayanpet Dist. which is bounded as under: **East:** Plot No.62, **West:** 20 Ft Road, **North:** Plot No.52, **South:** Plot No.50.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, **VANGURU ANURADHA W/o VANGURU NARSIMHA REDDY** R/o H.No: 46-117, KDR Nagar, Wanaparthy Town and Dist. T.G., Hereby declare that my name records in my passport bearing no. **B6367988** as **VANGURU ANURADHA** W/o **VANDURU NARASIMHA REDDY** my husband actual and correct name as per Aadhaar card is **VANGURU ANURADHA** W/o **VANGURU NARSIMHA REDDY** Cell No: 9063756444.
NT-MBNR

CHANGE OF NAME
★ I, **VANGURU NARSIMHA REDDY** S/o **VANGOORU PEDDA CHENNA REDDY**, R/o H.No: 46-117, KDR Nagar, Wanaparthy Town and Dist.T.G., Hereby declare that my name records in my ssc memo and passport bearing no. **B6367445** as **VANGOORU NARASIMHA REDDY**. My actual and correct name as per Aadhaar card is **VANGURU NARSIMHA REDDY** S/o **VANGOORU PEDDA CHENNA REDDY.** Cell no: 9063756444.
NT-MBNR

CHANGE OF NAME
★ **SHAIK NASEERUDDIN** S/o **SHAIK HUSSAIN,** R/o H.No.4-9-15, Vegitable Market, Narayanpet Town & Dist. my old name **SHAIK NASEER** S/o **SHAIK H